## సోమశిల జలాలతో మెట్ట ప్రాంతాల్లో సిరులు

**హై లెవెల్ పూర్తే నా లక్ష్యం**
**ఒక్క అవకాశం ఇచ్చి చూడండి**
**ఆనం రామనారాయణ రెడ్డి**




**అనంతసాగరం ( మేజర్ న్యూస్)**మెట్ట ప్రాంతాల చిరకాల స్వప్నం హై లెవెల్ కెనాల్ నిర్మించి, త్రాగు, సాగునీరు అందించి రైతులకు సిరుల పంట అందించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని ఆత్మకూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలం గోగులపల్లి, అగ్రహారం వడ్డీ పాలెం,బొమ్మ వరం, చాపురాళ్లపల్లి, చిలకల మర్రి, గౌరవరం తదితర గ్రామాల్లో శుక్రవారం ఆనం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత ఆధ్వర్యంలో నాయకులు ఆనంకు ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లో కొనసాగిన ప్రచారానికి అడుగడుగున మహిళలు హారతులు పట్టారు.ప్రచార రథంపై పర్యటిస్తూ టిడిపి మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలను ఆయన వివరించారు. మెట్ట ప్రాంతాల రైతాంగ అభ్యర్థన మేరకు తాను ఆర్థిక మంత్రిగా ఉన్న హయాంలో అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి హై లెవెల్ కెనాల్ నిర్మాణానికి తాను పాటుపడ్డాను అన్నారు. పదవిలో ఉన్నంతవరకు నిర్మాణ పనుల్లో ఎక్కడ రాజీ పడలేదని పూర్తిచేసేందుకు తన శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేశానన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాటి ఆంజనేయులు రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గూడూరు శ్రీకాంత్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు ఉదయగిరి రవి, బిజెపి మండల అధ్యక్షుడు వల్లూరు రాజేష్ రెడ్డి, గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, సీనియర్ నాయకులు తిరుపతి నాయుడు, మాకిరెడ్డి జనార్దన్ రెడ్డి, బిజీ వేముల ఓబులరెడ్డి, యోగు పెంచలయ్య, పోకల శ్రీనివాసులు రెడ్డి, ఖాసిం భాష, మునగపాటి ప్రదీప్ రాజు, చల్ల నర్సారెడ్డి, కామేశ్వరరావు గౌడ్, దశరథ రాజు, జనసేన కార్యకర్తలు భరత్, గుడిపాటి వేణు, నరసింహా, కృష్ణమూర్తి, కానకల శ్రీను, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న మెనిఫెస్టో కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారు

**ఎమ్మెల్యే మేకపాటి**
**నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తా**




**అనుమసముద్రంపేట (మేజర్ న్యూస్)** ప్రతిపక్ష పార్టీ ఇప్పటికే ఎన్నో మెనిఫెస్టోలు ప్రకటించినా పట్టించుకోని జనం జగనన్న మెనిఫెస్టో కోసం అతృతగా ఎదురుచూస్తున్నారని, జగనన్న మెనిఫెస్టోలో పెట్టారంటే తప్పక చేస్తారనే నమ్మకం ప్రజల్లో అంత బలంగా ఉందని, ఆయన సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మెనిఫెస్టో సిద్ధం చేసి ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పిన ప్రతి హామిని నెరవేరుస్తామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం ఏఎస్ పేట మండలంలోని కొండమీదకొండూరు, తెల్లపాడు, అనుమసముద్రం, వేల్పులగుంట, కావలియడవల్లి గ్రామాల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆనంతరం ప్రచారరథంపై నుండి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలువురు నాయకులు ప్రలోభాలకు గురై ఇతర పార్టీలోకి వెళ్లిపోయారని, దీంతో నిజమైన వైఎస్సార్సీపీ నాయకులు పార్టీలో ఉన్నారని తెలిపారు రానున్న రోజుల్లో తనను నమ్ముకుని ఉన్న ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు అండగా నిలుస్తానని, వారి అభ్యున్నతి కోసం శ్రమిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష ఎంపీపీ పద్మజా రెడ్డి మండల వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి సూర శ్రీనివాసులురెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి షేక్ షేరాజ్ అలీ కె హజరతమ్మ తిప్పి రెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి ప్రతాప్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి ఎన్ శ్రీనివాసులు నాయుడు జకీర్ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ తిరస్కరించండి

**అభ్యంతరం వ్యక్తం చేసిన విజయ్ సాయి రెడ్డి**
**న్యాయ నిపుణులతో సంప్రదించి ముందుకు వెళ్తాం**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్ లో ఆయన ఆస్తులు అన్నీ చూపలేదు కాబట్టి నామినేషన్ చెల్లదంటూ.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ తిరస్కరించాలని కోరుతూ నెల్లూరు కలెక్టర్ కార్యలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కలిసిన నెల్లూరు పార్లమెంట్ వైసిపి ఎంపీ అభ్యర్థి వివిజయసాయి రెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా విజయ సాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తను రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేస్తే వాటిని రిటర్నింగ్ అధికారి అమోదం తెలిపారు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదేశాల మేరకు నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తను పోటీ చేస్తున్నారని తెలిపారు. టిడిపి అభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ విషయంలో కొన్ని అభ్యంతరాలను రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లామన్నారు.

## పేదల పార్టీ ని గెలిపించండి





**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి**

**నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి**

**బుచ్చి రెడ్డి పాలెం (మేజర్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అన్నీ విధాలుగా అభివృద్ధి చెందాలంటే పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ నిగెలిపించుకోవాలని కాంగ్రెస్ కోవూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నారప రెడ్డి . కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బుచ్చి రెడ్డి పాలెం మండలం లోని పెనుబల్లి, జొన్నవాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారం లో కిరణ్ కుమార్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి, పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకొంటే రాష్టానికి ప్రత్యేక హెూదా వస్తోందన్నారు.ప్రతి పేదవాడికి ఇల్లు, దున్నేవాడిదే భూమి, చట్ట సభల్లో మహిళలకు పురుషులతో సమానంగా అన్నీ హక్కులను కలిపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు చూపు తో దేశం కోసం చేసిన అనేక సంస్కరణ లు నేటికీ ఫలితాన్ని ఇస్తుందన్నారు. దివంగత నేత వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు ఆరోగ్య శ్రీ,108, ఫీజు రియంబర్స్ మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతు రుణమాఫీ రెండు లక్షలు, ప్రత్యేక హెూదా 10సంవత్సరాలు గ్యారంటీ, ఇల్లు లేని వారికి 5లక్షలతో ఇల్లు, ఉచిత విద్య, వితంతువు లకు 4000రూపాయలు పెన్షన్, వికలాంగులకు 6000రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ కూలీకి రోజుకు 400రూపాయలు,మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు, రాష్ట్రము ద్వారా 2.25లక్షల ఉద్యోగాలు, రైతు పెట్టుబడి మీద 50%లాభం తో మద్దతు ధర లను కలిపిస్తూ హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పరిశ్రమలు పెట్టే వారికి రాయితీ లు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో 90శాతం నిధులను గ్రాంట్లు గా,10శాతం నిధులను ప్రత్యేక హెూదా కలిగిన రాష్టాలకు రుణం గా ఇస్తామన్నారు.ఇందిరా గాంధీ పేదలపాలిట పెన్నిధి అన్నారు. దేశం లో నెలకొన్న అసమానతలను తొలిగించేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు.ప్రస్తుతం రాష్ట్రము లో జరిగే అవినీతి, అక్రమాలకు ఇక తావు ఉండదన్నారు.ఇసుక, మట్టి మాఫియా లకు అడ్డుకట్ట వేస్తామన్నారు.తన తండ్రి పేరు మీద ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాజన్న జలధార పేరుతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసారన్నారు. ప్రభుత్వ పాఠశాల లో చదువు కునే విద్యార్థుల కు రాష్ట్రము లోనే మొదటి సారిగ ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత తనదేనన్నారు. కరోనా విపత్తు సమయం లో కరోనా బాధితులను తమ వంతు సాయంగా వందలాది మందిని ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కిషోర్, నూర్జహాన్, జాన్ బాషా, షాకీర్, వేమాల రాజా, సిరివెళ్ల నరేష్, హజరతయ, యుగంధర్, వెంకటస్వామి, రసూల్, బాబు, రహంతుల్లా, ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి

**పోలీస్ అబ్జర్వర్ అశోక్ టి దూదే**



**నెల్లూరు క్రైం (మేజర్ న్యూస్)**ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా పోలీస్ అబ్జర్వర్ అశోక్ టి దుధే ఆదేశించారు. శుక్రవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై ఎస్పీ హఫీజ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల భద్రత ఏర్పాట్లను గురించి పోలీస్ అబ్జర్వర్ కు ఎస్పీ హఫీజ్ వివరించారు. జిల్లా యొక్క నైసర్గిక, భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు, విధులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా తీసుకున్న బందోబస్తు చర్యలు, చెక్ పోస్టుల ఏర్పాటు, వాటి పనితీరును, సెక్యూరిటీ తదితర ఏర్పాట్లను, ఎన్నికల కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు జిల్లాలో సీజ్ చేసిన నగదు, మద్యం, ఇతర వస్తువులు, కేసుల వివరాలు, ఎంసిసి ఉల్లంఘన కేసులు, ఎన్ బి డబ్ల్యూ ఎస్ , బైండోవర్ వివరాలు, డిపాజిట్ చేసిన ఆయుధాల వివరాలు, గత ఎన్నికలలో నమోదయిన కేసుల వివరాలను ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అబ్జర్వర్ కు తెలియజేశారు. అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదైన ఎన్నికల్లో ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

**సందేహాలు ఉంటే నేరుగా కలవచ్చు: జిల్లా అబ్జర్వర్**

ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సందేహాలున్నా, జిల్లా ప్రజలు , ఎవరైనా పోలీసు పరిశీలకులను కలిసి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా అబ్జర్వర్ అశోక్ టి దూదే తెలిపారు. ఉదయం 10.30 నుండి 11.30 వరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్ లోని పోలీసు గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉంటానని చెప్పారు.

# నెల్లూరు నియోజకవర్గం

## జైన దేవాలయం సందర్శన గొప్ప అనుభూతినిచ్చింది

**భగవాన్ మహావీర్ చూపిన సత్య మార్గం ఆచరణీయం**

**జైనుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి**



నెల్లూరు, (మేజర్ న్యూస్)నెల్లూరు, కాపువీధిలోని భగవాన్ మహావీర్ జైన దేవాలయాన్ని దర్శించుకోవడం గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కల్గించిందని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఖలీల్ అహ్మద్, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి జైన మత ప్రముఖులు, వ్యాపారస్తులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భగవాన్ మహావీర్ చూపిన సత్య మార్గం సమస్యలన్నింటినీ దూరం చేస్తుందని అన్నారు. జైనులు ఎట్టిపరిస్థితుల్లోనూ ధర్మమార్గాన్ని విడవరని కొనియాడారు. నెల్లూరు అభివృద్ధిలో జైనులు కీలకపాత్ర పోషించారని అన్నారు.ఆత్మీయ సమావేశంలో 46 వ డివిజన్ వేలూరు మహేష్, జైన మత ప్రముఖులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరులో బాలయ్యకి బ్రహ్మరథం...

**- భారీ గజమాలతో ఘన స్వాగతం పలికిన టీడీపీ నేతలు**

**- అడుగడుగునా పూల వర్షం**

**- జై బాలయ్య...జై జై బాలయ్య అంటూ హోరెత్తిన నినాదాలు**

**- నవాబుపేట నుంచి గాంధీబొమ్మ వరకు**

**బాలయ్య రోడ్ షో అదుర్స్**

**- పాల్గొన్న వేమిరెడ్డి, నారాయణ, అజీజ్, కోటంరెడ్డి, శ్రీనివాసులు, టీడీపీ ముఖ్య నేతలు**



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)స్వర్ణాంధ్ర సాధికార యాత్రలో ప్రముఖ సినీ టుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ శుక్రవారం రాత్రి నెల్లూరుకు విచ్చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నవాబుపేట సెంటర్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు బాలకృష్ణ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ యాత్రకి వేలాదిగా తరలి వచ్చి బాలయ్యకి బ్రహ్మరథం పట్టారు. రోడ్ షోలో బాలయ్య పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బాలకృష్ణకు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ భారీ గజమాలతో సత్కరించారు. జై...బాలయ్య...జై జై బాలయ్య అంటూ నినాదాలు హోరెత్తించారు. వేలాది మంది తరలి రావడంతో నెల్లూరు నగరం పసుపుమయమైపోయింది

## వాహన మిత్ర తో ఆటో డ్రైవర్లను ఆదుకున్న సీఎం జగన్

**-ఎవరూ చేయని విధంగా సంక్షేమ పథకాలు**

**-నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి**

**- సిఐటియు కార్మిక నాయకుడు మజ్జిగ మధు వైసీపీలో చేరిక**



నెల్లూరు (మేజర్ న్యూస్)పేదలకు గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వంలో జరిగినంత సంక్షేమం ఎన్నడూ జరగలేదని, ముఖ్యంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించామని నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.. ఈ మేరకు వైఎస్ఆర్ సీపీకి తమ మద్దతు తెలుపుతూ రామూర్తినగర్ విజయసాయిరెడ్డి క్యాంపు కార్యలయంలో సిఐటియు కార్మిక నాయకుడు మజ్జిగ మధు 75 మంది ఆటో డ్రైవర్లతో వచ్చి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సిటీ అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ సమక్షంలో పార్టీలో చేరగా వారందరికీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు వైఎస్ఆర్ సీపికి అభ్యర్థులకు మద్దతుగా ఆటోలతో ర్యాలీని నిర్వహించారు.. నిరంతర శ్రామికులైన ఆటోడ్రైవర్ సోదరులందరి సంక్షేమం, వారి ఉపాధికి, వారి బతుకుకు భద్రత, శాశ్వత భరోసా కల్పించడం వైఎస్సార్ కాంగ్రెస్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని ప్రవేశపెట్టారని చెప్పారు.. జననేత వైఎస్ జగన్ గారు అధికారంలోకి వచ్చిన 4 నెలలకే ఆర్థికంగా పేద కుటుంబాలకు చెందిన ఆటోడ్రైవర్లు, టాక్సీ, మాక్సీ%-%క్యాబ్ డ్రైవర్లు లేదా ఓనర్ల సంక్షేమం కోసం వైఎస్సార్ 'వాహన మిత్ర' పథకం ప్రవేశపెట్టారని చెప్పారు.. ఈ కార్యక్రమం కింద అల్పాదాయ వర్గాలకు చెందిన ఆటోడ్రైవర్లు లేదా టాక్సీడ్రైవర్లు, మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (ఎండీయూలు) ఆపరేటర్లకు (లేదా ఓనర్లు) రూ.10 వేల రూపాయల చొప్పున జగన్ గారి ప్రభుత్వం ఏటా వారి బ్యాంకు ఖాతాల్లోకి సొమ్ము జమచేస్తూ ఆదుకుంటుందని గుర్తు చేశారు. ఈ పథకం కింద ప్రయోజనం పొందుతున్నవారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందినవారే అత్యధికంగా ఉన్నారని చెప్పారు. కిందటి సెప్టెంబర్ 29న ఈ సొమ్మును (ఐదో విడత నగదు బదిలీ) వారి ఖాతాల్లోకి జమచేయడానికి విజయవాడ విద్యాధరపురంలో జరిగిన బహిరంగసభలో జగన్ గారు ప్రసంగిస్తూ, " ఏటా సర్కారు అందిస్తున్న నగదు సాయంతో డ్రైవరన్నలు ఈ పథకం లక్ష్యానికి అనుగుణంగా ఈ సొమ్మును తమ వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికెట్లు సంపాదించడానికి, సకాలంతో వాటి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడానికి ఖర్చుచేయాలని కోరుతున్నాను," అని సూచించారు మన నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ వాహనమిత్ర కార్యక్రమం కింద కొన్ని రకాల వాహనాల డ్రైవర్లు లేదా ఓనర్లకు రూ.6 కోట్ల 25 లక్షల 40 వేల నగదు సాయం అందించదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి ఆర్,కృష్ణయ్య, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,అసెంబ్లీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు..

## విజయ్ సాయి రెడ్డి వక్రబుద్ధి చూపించారు

**- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్**



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)నెల్లూరు పార్లమెంట్ ఎన్నికల్లో గెలవలేమన్న విషయం తెలిసి.. నామినేషన్ల పరిశీలన సందర్భంగా విజయ్ సాయి రెడ్డి తన వక్రబుద్ధిని చూపించారని రూప్ కుమార్ యాదవ్ విమర్శించారు. నెల్లూరు కలెక్టరేట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కుంటి సాకులతో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సంబంధించి కొన్ని అభ్యంతరాలను లేవనెత్తారని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఈ అభ్యంతరాలను తోసి వేశారన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ ను ఆమోదించారన్నారు.ఎన్నికల రాగానే నెల్లూరులో ప్రత్యక్షమైన విజయ్ సాయి రెడ్డి అన్ని చేసేస్తామంటూ ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈనెల 13 తర్వాత నెల్లూరులో ప్రత్యక్షమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అడ్రస్సు ఉండరని వ్యాఖ్యానించారు. జరుగుతున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో పాటు టిడిపి తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన సీఎం జగన్

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

**- 12వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం**





నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్) ప్రజలందరు తమ ప్రాంతాలలో ప్రశాంతతతోపాటు, శాంతియుతమైన సుపరిపాలనను కోరుకుంటారని, ఆ దిశగా తాను గత 25 ఏళ్లుగా ఏ ప్రాంతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేసిన ఆయా ప్రాంతాల అభివృద్ధిని ఆకాంక్షించి, అక్కడ ప్రజల శ్రేయస్సు కోరి శాంతియుతమైన సుపరిపాలనను అందించానని వైసిపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ డివిజన్లో శుక్రవారం సాయంత్రం ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఎన్నికల సమయంలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ప్రజలకు ఎవరైతే మంచి చేస్తారని ఒకరికొకరు చర్చించుకుని 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో మంచివారికి ఓటు వేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ చేసి సూచించారు. పొరపాటున దుష్టక్రియలు చేసే వారిని, దుర్మార్గులను ఎన్నుకుంటే ఐదేళ్లపాటు ఆ శిక్షను మనం అనుభవించాల్సిన దుస్థితి ఏర్పడుతున్న విషయాన్ని కూడా ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. నేడు పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక పురోభివృద్ధికి గట్టి తోడ్పాటును అందించిన వ్యక్తి భారతదేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, 12వ డివిజన్ అధ్యక్షులు పొట్లూరు జయవర్ధన్, రఘురాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, ఉదయగిరి నరసింహులు గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు బద్దిపూడి రవీంద్ర, మాదా బాబు, మణి యాదవ్, స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## దీపారాధన స్టాండ్ బహుకరణ



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లకు దీపారాధన స్టాండ్ బహుకరించారు. పెనుబల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు , ఆదిశేషమ్మ దంపతులు అలాగే కుమారులు నాగార్జున, ప్రముఖ పర్వతారోహుడు సూర్య ప్రకాష్, చంద్రశేఖర్ కుటుంబంతో కలిసి బహుకరించినట్లు తెలిపారు,. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అమ్మవారి దయతో ఎంతో కష్టపడి పర్వతాలు ఎక్కానన్నారు. కామాక్షి దయతో ఎంతో ముందుకు వెళుతున్నానని అమ్మవారి కృపా కటాక్షములు కలగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదములు అందజేసిన అనంతరం శాలువాలతో సత్కరించారు.

## ఓటుతోనే మన భవితకు వెలుగు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని స్వీప్ నోడల్ అధికారి పాతపాటి వెంకటరత్నం అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం గిరిజన కాలనీలో శుక్రవారం ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయన్నారు. మే రెండవ తేదీ నుండి ఓటర్స్ స్లిప్స్ పంపిణీ ప్రారంభమవుతుందన్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ గండికోట సుధీర్ కుమార్, స్వీప్ సభ్యులు ఎస్. మల్లేశ్వర్ రెడ్డి, బూత్ లెవెల్ అధికారి పద్మమ్మ, పొదుపు సంఘం సభ్యురాలు నర్మద, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విడవలూరులో ఆగని వలసలు



**విడవలూరు (మేజర్ న్యూస్ )** విడవలూరు మండల సీనియర్ నాయకులు బెజవాడ వంశీరెడ్డి ఆధ్వర్యంలో అన్నారెడ్డి పాళానికి 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. కోవూరు ఎన్డీఏ కూటమి అభ్యర్థిని శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారికి పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు ఓ వాలెంటీర్ తన ఉద్యోగానికి స్వక్షందంగా రాజీనామా చేసి టిడిపిలో చేరారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత పాతికేళ్లుగా ప్రసన్న నిర్లక్ష్యం కారణంగా కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని సేవాదృక్పదం కలిగిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హయాంలో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో ఆవిడ వెంట టిడిపిలో రాజకీయ ప్రయాణం ప్రారంభించామన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా శ్రీమతి ప్రశాంతి రెడ్డి ని నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.

# టిడిపి, వైసిపి పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని గమనించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మండలంలోని నాగమాంబాపురం, కాగులపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి పార్టీకి చెందిన ఫ్యాన్ గుర్తుపై ఓటర్లు రెండు ఓట్లు వేసి మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండోసారి జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని ప్రజలకు విన్నవిస్తూ ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచార హోరులో ప్రజలు ఆప్యాయంగా ప్రసన్న కుమార్ రెడ్డి తనదైన శైలిలో ఉత్సాహంతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజలు హారతులు ఇచ్చి పూలు చల్లుతూ, గజ మాలలతో సత్కరిస్తూ వారి అభిమానాన్ని చాటుకున్నారు. మరోసారి ప్రసన్న కుమార్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని వారి మద్దతును తెలియజేస్తున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా గ్రామాల్లోని లబ్ధిదారులకు అందిన సంక్షేమం గురించి వివరించారు. గత పాలనకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు. ఆరు సంవత్సరాలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజ్యసభ పదవి తీసుకొని విలాసంతమైన జీవితం గడిపి ఆయన సతీమణికి టీటీడీ బోర్డు మెంబర్గా వేయించి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారన్నారు. నెల్లూరు సిటీలో ముస్లిం మైనార్టీ సోదరులకు టిక్కెట్ ఇచ్చారని ఉద్దేశంతో పార్టీని వదిలి వెళ్ళిపోయారు అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నుంచి కొంతమందిని వైఎస్సార్ సీపీలోకి తీయించుకోవడం జరిగిందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు నా దగ్గర చేరి పనులు చేయించుకొని ఎన్నికల సమయంలో పార్టీ మారి నన్ను మోసం చేశారన్నారు. పార్టీలో నుంచి చెత్తంతా వెళ్ళిపోయిందని ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. అసలైన పార్టీ నాయకులు కార్యకర్తలు మా కుటుంబానికి అండగా నిలబడ్డారని మిమ్మల్ని నమ్ముకుని ఉన్నానని తెలిపారు. భవిష్యత్తులో ఆ నాయకులను నా దగ్గరికి రానివ్వనని ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గ అంటేనే ప్రజలు చైతన్యవంతులని నిజాయితీకి మారుపేరు అన్నారు. ఓటుకి 5000 ఇస్తారని డబ్బులు తీసుకొని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. కమిటీ హాల్ త్వరలో రాజ్యసభ నిధులతో నిర్మిస్తామన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయ్ సాయి రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కి ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులను గెలిపించాలని కోరారు . అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జామ అవుతున్నాయని ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు చేరుతున్నట్లు వివరించారు .ఈ ప్రచార కార్యక్రమంలో టంగుటూరు మల్లారెడ్డి, చెర్లో సతీష్ రెడ్డి, మూర్ల మురళి, చీర్ల ప్రసాద్ యాదవ్, నాగమాంబాపురం సర్పంచ్ పెంచలయ్య, శ్రీహరి, మస్తానయ్య, శివ కుమార్ రెడ్డి షావుల్ కౌన్సిలర్ శివకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి... బాబును గెలిపించండి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** ప్రజలకు సేవ చేస్తూ వారి సమస్యల ధ్యేయంగా పనిచేసే వేమిరెడ్డి దంపతులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని 13 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ కాంతమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రజలకు సూపర్ సిక్స్ పై అవగాహన కల్పించారు. అనేక దుకాణాల వద్ద ప్రచార నిర్వహిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జొన్నవాడ కామాక్షితాయి ఆలయ చైర్మన్ లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ నీతి నిజాయితీ నిబద్ధతతో కలిగిన రాజకీయాలు అందించే వేమిరెడ్డి దంపతులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు. నియోజకవర్గం బాగుపడాలి అంటే ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని నెల్లూరు పార్లమెంటు స్థానానికి ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. సూపర్ సిక్స్ ద్వారా మహిళలకు అనేక పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. వాలంటీర్లకు 10,000 టిడిపి అందిస్తుంది అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తుందన్నారు. నిరుద్యోగులు యువత రైతులు ఉద్యోగస్తులు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ప్రజలు వేమిరెడ్డి దంపతులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు దయాకర్ రెడ్డి పూర్ణిమా రాధ ఉమా ల్యాబ్ శ్రీనివాసులు , వల్లూరి శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

## ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని జెండా వీధి ప్రాంతంల్ నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , పొంగూరు నారాయణ ల కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నేడు నామినేషన్లను ధ్రువపరిచే సమయంలో నెల్లూరులో వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి చేసిన డ్రామా యావత్ రాష్ట్రానికి ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందనే సంకేతం బలంగా ఇచ్చిందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి ఉన్నతమైన మనిషిని ఎన్నికల్లో నేరుగా ఎదుర్కోలేమని భావించి కుంటి సాకులు, తప్పుడు అభియోగాలు మోపి ఎన్నికల ప్రక్రియ నుండి దూరం చేయాలనే కుట్రలను పన్నారని అన్నారు. మీడియా సమావేశంలో విజయసాయిరెడ్డి మొహంలో కనపడిన ఓటమి తాలూకా భయం వీపీఆర్ అఖండ మెజారిటీతో గెలవబోతున్నారనే దానికి నాందిగా నిలిచిందని అన్నారు. నామినేషన్ పత్రాల్లో వివరాలు దాచిపెట్టాల్సిన అవసరం వీపీఆర్ కి ఏమాత్రం లేదని, ఒకవేళ విజయసాయిరెడ్డి మాత్రం ఆయన ఆస్తులను ఏమైనా దాచిపెట్టినా కూడా ఆయన మీద ఉన్న కేసుల పత్రాల్లో ఆయన అక్రమ ఆస్తులన్నీ బహిర్గతంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా కానీ నెల్లూరు ఎంపీఅభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , సిటీ ఎమ్మెల్యేగా నారాయణ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీలోకి టీడీపీ మాజీ సర్పంచ్ సంధాని చేరిక



పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మేకపాటి

**అనుమసముద్రం మేజర్ న్యూస్**ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్సీపీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఏఎస్పేట మాజీ సర్పంచ్ షేక్ సంధాని, 300 మంది తన అనుచరులతో కలసి శుక్రవారం ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మేకపాటి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించార ఈ సందర్భంగా పార్టీలో చేరిన సంధాని మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని, అలాంటి సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు మన వంతుగా ఆయనతోడుగా నిలిచేందుకు పార్టీలో చేరుతున్నామని తెలిపారు 25 సంవత్సరాల పాటు టీడీపీలో కొనసాగామని, ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే సత్తా మేకపాటి విక్రమ్ రెడ్డికి ఉందని, ఆ నమ్మకంతోనే ఆయన వెంట నడిచేందుకు సిద్ధమైనట్లు తెలిపారు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సంక్షేమ ప్రభుత్వానికిప్రతి ఒక్కరూ ఆకర్షితులవుతున్నారని, ఇతర పార్టీల నుంచి సీనియర్ నాయకులు సైతం వైఎస్సార్సీపీలో చేరుతున్నారని, వారందరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పార్టీలోకి వారికి సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట వైసిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల కోఆక్షన్ సభ్యులు సయ్యద్ సందానిభాష కాటూరు జనార్ధన్ రెడ్డి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**మర్రిపాడు మేజర్ న్యూస్:**మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామంలో శుక్రవారం 13 అడుగుల ఏకశిలా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. వేద పండితుల మధ్య అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేలాది మంది జయజయధ్వనుల మధ్య వేడుకను గ్రామ ప్రజలు కన్నుల పండుగగా చేయగా విగ్రహానికి అభిషేకం నిర్వహించారు . ఈ వేడుకకు గ్రామస్తులంతా ఏకమై విగ్రహ ప్రతిష్టకు ముందు ప్రత్యేక హెూమాలు నిర్వహించి గ్రామాన్ని కంటికి రెప్పలా రక్షించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న భక్తులకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### మనస్థాపంతో ప్రచారం వీడిన జనసైనికులు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలో నీ పలు గ్రామాల్లో శుక్రవారం ఆనం రామనారాయణరెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారం జరిగింది. ఉదయం నుండి ప్రచారం ర్యాలీలో పాల్గొన్న జనసైనికులు ఓ నాయకుడి తీరుతో మనస్థాపం చెంది అర్ధాంతరంగా వెనుతిరిగారు. చిలకల మర్రిలోని సుబ్బరాజు నివాసంలో ఆనం మండల నాయకులతో పలు అంశాలపై చర్చలు జరిపారు. చంద్రబాబు పర్యటన విషయంపై ఆనంతో మాట్లాడాలని ప్రయత్నించిన జనసేన కార్యకర్తలు కొన్ని గంటలపాటు నిరీక్షణ చేశారు. అయితే ఆనంతో ముఖాముఖి మాట్లాడిస్తానని ఓ టీడీపీ నాయకుడు చెప్పి దానిని విస్మరించారు. నేపథ్యంలో నాయకుడి నిర్లక్ష్యంపై అసహనం వ్యక్తం చేసిన జనసైనికులు కొనసాగింపు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండానే ఇంటి ముఖం పట్టారు.మండల పార్టీ అధ్యక్షుడు ఉదయగిరి రవి వారిని ఆపేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయింది. ఆనం ఎదుట కొన్ని గంటలపాటు నిరీక్షించిన తమను చూసి చూడనట్లు వ్యవహరించడంపై ఆసంతృప్తి వ్యక్తం చేశారు.

### ఆత్మకూరులో 13 నామినేషన్లు చెల్లుబాటు -రెండు తిరస్కరణ

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్స్ వేసిన వారిలో రెండు నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరించాగా 13నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె. మధులత పేర్కొన్నారు. ఈ నెల 18వతేది నుండి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. మొత్తం 15మంది 27నామినేషన్లు వేశారు. కొందరు 2, 3, 4 సెట్లుగా వేశారు. శుక్రవారం నామినేషన్ లను పరిశీలించారు.మేకపాటి పృథ్వి రెడ్డి, చెరుకూరు రంతూ ల నామినేషన్ లను తిరస్కరించాగా 13మందికి చెందిన 13నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని మధులత తెలిపారు.

## ఆత్మకూరు లో తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పర్యటన నేడే

**ఆత్మకూరు, మేజర్ న్యూస్** ఈ నెల 27వ తేదీన, శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఆత్మకూరులోని గురుకుల పాఠశాల హెలిప్యాడ్ నుంచి నెల్లూరుపాలెం వరకు రోడ్ షో, అనంతరం నెల్లూరుపాలెం సెంటర్లోని తిరుపతి నాయుడు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాగళం బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పాల్గొంటారని టిడిపి కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిహొ, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం.రామనారాయణ రెడ్డి మరియు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పెద్దలు పాల్గుంటారన్నారు. కావున ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## యాదవ సోదరుల ఆత్మీయ కలయిక

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులోని ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం అఖిలభారత యాదవ మహా సంఘం ఆధ్వర్యంలో యాదవ ప్రతినిధుల ఆత్మీయ కలయిక ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామాజీ జెడ్పిటిసి సభ్యులు వైసిపి నాయకులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య విచ్చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ మన యాదవ సోదరులకు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు ఉపయోగించుకుని యాదవ సోదరులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, ఉన్నత విద్యలు చదివి మంచి స్థాయిలోకి వెళ్లాలని, చదువుపరంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిన తోటి యాదవ సోదరులందరికీ సహాయ సహకారాలు అందిస్తూ వారిని కూడా అభివృద్ధి వైపు పయనించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షులు విట్టపు లలితారామ్ యాదవ్ గారు, రాష్ట్ర యువత అధ్యక్షులు కొల్లు మధుబాబు యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు పడ్డాల గోపాల్ యాదవ్, మహిళా అధ్యక్షులు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, నాయకులు మానం నిరంజన్ యాదవ్, శైలజ యాదవ్, మరియు శ్రీకృష్ణ సేవాసమితి సభ్యులు మరియు పలు యాదవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీజెపి నేతల ఇంటింటా ప్రచారం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఆత్మకూరు టౌన్ లోని ప్రియదర్శిని నగర్ టెంకాయ తోపు ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ టౌన్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో ఎన్డీఏ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఓట్లు వేయవలసిందిగా ఇంటింటి ప్రచారం నిర్వహించినారు ఈ ప్రాంతాల ప్రజల నుంచి అపూర్వ స్పందన రావడం మాకెంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, కారటంపాటి సుధాకర్, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

### ఆత్మకూరులో బిసిల ఆత్మీయసదస్సు నేడే -డాక్టర్ చిల్లూరు



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరులోని శ్రీధర్గార్డెన్స్లో నియోజకవర్గ బిసిల ఆత్మీయసదస్సు జరుగుతుందని స్థానిక వైసిపి నాయకులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్, బిసినాయకుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. ఆయన ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్నిమండలాల బిసి నాయకులు, కార్యకర్తలు అధికంగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. సామాజికన్యాయం చేయడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ముందుంటారన్నారు. మంత్రివర్గంలోకానీ, కార్పోరేషన్ పదవుల్లో కానీ, ఎమ్మెల్యేసీట్లలో అధికంగా బిసిలకు జగన్మోహన్రెడ్డి అవకాశం కల్పించారని ఆయన పేర్కొన్నారు. బిసిలకు 153 కార్పోరేషన్లు ఏర్పాటు చేశారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. 18ఎమ్మెల్సీ స్థానాల్లో 14బిసి,ఎస్సి,ఎస్టీ.మైనారిటీలకు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. మన జిల్లాలో బిసినాయకుడు అనిల్కుమార్యాదవ్కు మంత్రి పదవి ఇచ్చారని కూడా డాక్టర్ వివరించారు. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు అబద్ధపుహామీలతో బిసిలను మోసం చేశారన్నారు. స్తానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటారని, గ్రామాలవారీగా మ్యానిఫెస్టో రూపొందించారని ఆయన తెలిపారు. ఈనెల27వతేదీన ఆత్మకూరులో బిసిల సదస్సు జరుగుతుందని, బిసిసంఘు జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, రాజ్యసభసభ్యులు బీద మస్తాన్రావులు హాజరువుతారని ఆయన పేర్కొన్నారు. బిసిలంతా తరలిరావాలని డాక్టర్ ఆదిశేషయ్య పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి



**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఎసీసిల వర్గీకరణ జరగాలంటే రాష్ట్రంలో ఉమ్మడి కూటమి విజయం సాధించాలని, తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, అందుకుగాను అందరూ తెలుగుదేశం అభ్యర్థులకు ఓట్లేయాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు నియో.కవర్గ బిట్1 కోఆర్డినేటర్ బొద్దుకూరు మహేష్మాదిగ పేర్కొన్నారు. మహేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం అభ్యర్థుల విజయం కోరుతూ పలుప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికెళ్ళి తెలుగుదేశం ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిలకు ఓట్లేసి విజయం చేకూర్చాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు.రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి పాలన అంతం మాదిగల పంతంగా భావించాలని, మాదిగలంతా వేమిరెడ్డి, ఆనంలకు ఓట్లేసి విజయం చేకూర్చాలని మహేష్ కోరారు. వారు ఆత్మకూరు పట్టణంలో, బట్టేపాడు,నెల్లూరుపాళెంలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంఎంఎస్నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ, ఎంఎస్పి నాయకులు నల్లిపోగు అంకయ్యమాదిగ, కన్నెమరకల తిరుపతిమాదిగ, నాగవర్ధన్మాదిగ, గంగపట్నం కిశోర్మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తొలి నామినేషన్ ఆమోదం



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కాకర్ల సురేష్ అట్టహాసంగా దాఖలు చేసిన నామినేషన్ ను ఆర్వో రాజా రమేష్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు. మొత్తం కాకర్ల సురేష్ నాలుగు నామినేషన్ సెట్స్ దాఖలు చేయగా మూటిని తిరస్కరించి, మొట్టమొదట వేసిన నామినేషన్ స్వీకరించారు. కాకర్ల ట్రస్టును ఏర్పాటు చేసి విజయ పదంలో నడిపించి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వద్ద మార్కులు కొట్టేసి, యువ నాయకుడు లోకేష్ బాబు ఆశీస్సులతో తెలుగుదేశం టికెట్ తెచ్చుకున్న కాకర్ల, తొలి నామినేషన్ ఆమోదించబడింది, అన్నిట ముందున్న కాకర్లసురేష్ విజయానికి 42 రోజుల దూరంలో ఉన్నారు. అన్నిటా విజేయుడుగా నిలిచిన కాకర్ల విజయాన్ని ఎవరు ఆపలేరు.

## వింజమూరు మండలం సర్వసభ్య సమావేశం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండల పరిషత్ కార్యాలయ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారుల నుండి అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన రాజకీయ అంశాల మీద చర్చించలేదు. చాకలి కొండ ఎంపీటీసీ వంశీ తమ గ్రామంలోనీ గొల్లవారిపల్లె లో నీటి సమస్య ఉందని అలాగే వెంకటాద్రి పాలెం లో కూడా నీటి సమస్య ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం రాజేష్ బాబు , ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉదయగిరి అభివృద్ధి కోసం మామయ్య ని ఆశీర్వదించండి..

## మేకపాటి అభిషేక్, శ్రీయా రెడ్డి



**జలదంకి ఏప్రిల్ 26 మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గెలుపు కొరకుకుమారుడు మేకపాటి అభిషేక్ రెడ్డి కోడలు శ్రీయా రెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం జలదంకి లో ఇంటింట ప్రచారంలో పాల్గొని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. మే 23న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన మామ మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఒక ఓటు ఎంపీగా పోటీ చేస్తున్న విజయసాయి రెడ్డి కి ఒక ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రతి గడపకు తిరుగుతూ మేకపాటి రాజాగోపాల్ రెడ్డి కుమారుడు అభిషేక్ రెడ్డి కోడలు శ్రీయా రెడ్డి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, మండల సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవి రెడ్డి, జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఖాజా రహంతుల్లా, సురే శేషారెడ్డి,దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, కోర్స పా టి రామిరెడ్డి,వాకా శ్రీనివాసులు రెడ్డి, అతిన శ్రీను యాదవ్, గుణ్ణంరెడ్డి కృష్ణారెడ్డి, నేలపాటి మహేంద్ర, మరియు మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని జై జగన్ జై మేకపాటి అనే నినాదాలతో హోరెత్తించారు.

# సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశాన్ని గెలిపించండి



**వింజమూరు మేజర్ న్యూస్** సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ను గెలిపించాలని కాకర్ల సురేఖ ఇంటింటి ప్రచారం చేశారు .ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ తెలుగుదేశం మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఉదయగిరి తెలుగుదేశం ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గం ప్రజా సమస్యలు తీరేందుకు కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆమె తెలియజేస్తున్నారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన ప్రధాన ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ఓటర్లను కోరుతున్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉచితంగా అందించడం, నిరుద్యోగ నిర్మూలన యువతకు ఉపాధి ఉద్యోగ కల్పన ,రైతులకు 20 వేల ఆర్థిక సహాయం, అలాగే ఆడబిడ్డకు నెలకు 1500 తదితర అంశాలతో కూడిన పథకాలను వివరిస్తూ ప్రజలకు మంచి జరగాలంటే తెలుగుదేశం గెలుపు పొందాలని అందుకు మీ ఆశీస్సులు అవసరమని ఆమె ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు గూడా నర్సారెడ్డి, జిల్లా కార్య నిర్వాహకకార్య దర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ దంతులూరి వెంకటేశ్వరరావు, వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, షేక్ రఫీ, పి మాల్యాద్రి శ్రీనివాసులు నాయుడు, ఏకశిరి భవాని, కేవస్ నాయుడు, ఎమ్మెస్ నాయుడు, మునగంటి తిరుపతి ఆచారి ,సుబ్బరాయుడు, పెరుమాళ్ళు తదితరులు ఉన్నారు

## మైనార్టీ ల కు అండ జగన్ ఉదయగిరి పట్టణం లో తేదేపా కి బిగ్ షాక్



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మైనార్టీల కు అండగా జగనన్న నిలిచారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని సినిమా హాల్ సెంటర్లో 50 కుటుంబాలు ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వై సీ పి తీర్థం పుచ్చుకున్నారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి పట్టణం లో తేదేపా రోజు రోజుకి కనుమరుగు అవుతుందన్నారు పేద బడుగు బలహీన వర్గాలకు జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు వాళ్ల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డాయి అన్నారు చంద్రబాబు నాయుడు లా పేదలను మభ్యపెట్టే ప్రభుత్వం వైసీపీ కాదన్నారు అదేవిదంగా ఉదయగిరి పట్టణం సినిమా హాలు వీధి లో టింకర బాబు నేతృత్వం లో స్తానిక తేదేపా వార్డు మెంబర్ ఆలీ ఆయన అనుచరులు 50 కుటుంబాలు ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం యువనేత మేకపాటి అభినవ్ రెడ్డి గారి సమక్షంలో పార్టీ లో చేరారు.. వీరందరికి అభినవ్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిమ్చారు పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధన్యత కల్పిస్తామని తెలిపారు కార్యక్రమంలో మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు కల్లూరు రమణారెడ్డి ఉప సర్పంచ్ ముత్తుజ హుస్సేన్ ఎండి సి బ్యాంక్ డైరెక్టర్ కిల్లి సలీం వర్క్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని తదితరులు పాల్గొన్నారు

## రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీలో చేరిక



**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీ మాసాయిపేట గ్రామంలోశుక్రవారం మన్నెం బ్రదర్స్ ఏర్పాటుచేసిన వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశంలో 30 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి చేరారు వారికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువులు కప్పి పార్టీ లోనికి సాధారణంగా ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొండాయపాలెం పంచాయతీ అభివృద్ధిపరిచేందుకు పక్కా ప్రణాళిక ఉందన్నారు పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు జరగబోవు ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు అనంతరం మన్యం హరికృష్ణ మన్యం జయకృష్ణాలు శాలువాలతో ఆయన సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి వైఎస్ఆర్సిపి యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డిమాజీ సొసైటీ అధ్యక్షులు మూల వినయ్ కుమార్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గానికి పెంట రమణమ్మ గానుపెంట శ్రీనివాసులు రెడ్డి ముటుకుంది తిరుపతి రెడ్డి కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే వైసీపీ దేయం



**ఉదయగిరి మేజర్ న్యూస్**వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుందని దళిత గిరిజన ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కలివేల ఎలిషా కుమార్ పేర్కొన్నారు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బిజెపి మిత్ర పక్షాల కూటమి టిడిపి జనసేన ప్రయత్నిస్తున్నాయన్నారు తమకు అత్యధిక సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రార్థన మందిరాలను కూల కొడతామని బిజెపి నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు వైసిపి ప్రభుత్వంలో విద్య,వైద్య,వ్యవసాయ రంగంలోఎంతో అభివృద్ధి చెందిందన్నారు ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి సోదరులు చేసిన అభివృద్ధి 40 సంవత్సరాలు లో ఎవరూ చేయలేదన్నారు ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్రం పరిధిలో ఉంటుందన్నారు కొంతమంది ఎస్ సి నాయకులు పార్టీ మారతానే వైసీపీ ప్రభుత్వం పై బురద జల్లడం మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి తిరుపతి సుభాని నాయకులు అక్కినేని అశోక్ కుమార్ సురేఖ బేబీ అకుల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## బీసీల సంక్షేమం టిడిపి కే సాధ్యం. చంచల బాబు యాదవ్



**ఉదయగిరి మేజర్ న్యూస్**బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీకే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు మండల పరిధిలోని అప్పసముద్రం పంచాయతీలోని మసీదు పల్లి నడింపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులతో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి విధులు, నిధులు లేకుండా చేసిన ఘనత వైసిపి కే దక్కుతుందన్నారు బీసీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన పార్టీ టిడిపి అని అన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు చంచల్ బాబు యాదవ్ కు గొర్రె పిల్లను బహుకరించారు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు రియాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని దిలావర్ బావి వీధి షబ్బీర్ కాలనీలో టిడిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంట్ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బయన్న గంగాధర్ కాకర్ల రుక్మిణి సందాని రమణయ్య మా భాష తదితరులు పాల్గొన్నారు

# జగన్ పాలనతో జనం విసిగిపోయారు.

**- చంద్రబాబు నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూపు**
**- సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంట సంతోషాలు**
**- నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకొని వస్తాను**
**- చెంచుగానిపాలెం ఎన్నికల ప్రచారంలో కావ్య క్రిష్ణారెడ్డి**



**కావలి మేజర్ న్యూస్ :**ఐదేళ్ల జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు నారా చంద్రబాబు నాయుడి పాలన కోసం ఎదురు చూస్తున్నారని కావలి నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) అన్నారు. కావలి రూరల్ మండలం చెంచుగానిపాలెం, చెన్నాయపాలెం లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటేసి గెలిపించాలని అభ్యర్ధించారు. అధికారంలోకి రాగానే గ్రామ సమస్యలు అన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల సైకో జగన్ పాలనతో విసిగి వేసారిన ప్రజలు చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ వైపు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి తన కుటుంబంలోనే నెగ్గలేక, చెల్లెళ్లు అడిగే ప్రశ్నలకు బదులివ్వలేక నీళ్లు నములుతున్నాడని ఎద్దేవా చేశారు. వైసీపీకి ఓటేస్తే విధ్వంసమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. వైసీపి పాలనలో సామాన్య ప్రజలకు రక్షణ లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే విధ్వంసానికి ఓటు వేసినట్లేనని అన్నారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేసే టీడీపిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. జగన్ రెడ్డి గత ఎన్నికల్లో కోడి కత్తి డ్రామా ఆడారని, ఇప్పుడు రాయితో కొట్టారని డ్రామా ఆడుతున్నారన్నారు. గత ఐదేళ్లుగా వైఎస్సార్‌సీపీ అరాచకాలు శృతి మించాయన్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే కావలి నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకొని వచ్చి యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని హామీ ఇచ్చారు.. కావలి ఎమ్మెల్యే అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. గ్రావెల్, ఇసుక, మట్టి అన్నీ దోపిడీ చేశారని, ప్రశ్నించిన వారిపై దాడులు చేశారని తెలిపారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా మాయ మాటలు చెప్పి మభ్య పెడుతున్న అరాచక ఎమ్మెల్యేను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, బిజెపి మండల అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, జనసేన రూరల్ మండలం అధ్యక్షులు తిరుపతి స్వామి, టిడిపి నాయకులు నాయుడు రాంప్రసాద్, నాసిన జాలారావు, పోసిన శ్రీనివాసులు, దద్దాల ప్రభాకర్, తాతా హరిబాబు, పర్రి రమణయ్య, దద్దాల రామకృష్ణ, కోసూరి గోపాల్, బండ్ల రవీంద్ర, దద్దాల వెంకటస్వామి, జ్యోతి వేణు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## ఉమామహేశ్వరపురం ఉపసర్పంచ్ టీడీపీ లో చేరిక.

**- బోగోలు మండలంలో వైసీపీ కి దెబ్బ మీద దెబ్బ**



**బోగోలు మేజర్ న్యూస్:**బోగోలు మండలంలో తెలుగుదేశం పార్టీని అభిమానించే వారు రోజు రోజుకీ పెరిగిపోతుండటంతో బోగోలు వైసీపీ కి దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. బోగోలు మండలం ఉమామహేశ్వరపురం ఉపసర్పంచ్ దామవరపు శ్రీనివాసులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నాయకుడు ఘరటాల సుబ్బయ్య ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. బోగోలు మండలంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరే వైసీపీ ముఖ్య నాయకుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. గతంలో ఎన్నడూ లేని భారీ మెజారిటీ సాధించడం ఖాయమని తెలుగుతమ్ముళ్లు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ నుండి 20 కుటుంబాలు టీడీపీ లో చేరిక.



**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ చెందిన షేక్ రఫీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బోగోలు మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, మండల మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ బాషా ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రఫీ తో పాటు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి ఎన్డిఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి)తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి వారిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కావలి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి లేదని తెలిపారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నా పట్టించుకున్న నాధుడు లేడన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ముస్లిం లకు న్యాయం జరగాలన్నా కావ్య క్రిష్ణారెడ్డి గెలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు.

## వైసీపీ ముఖ్యులు టీడీపీ లో చేరిక.



**బోగోలు మేజర్ న్యూస్:**- బోగోలు మండలం నాగులవరం పంచాయతీకి చెందిన వైసిపి ముఖ్యులు తెలుగుదేశం పార్టీలో చేరారు.కావలి టీడీపీ కార్యాలయంలో కాంద్ర సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి తరఫున సర్పంచ్ గా, ఎంపీటీసీగా పోటీ చేసిన అభ్యర్థి తమ్మిశెట్టి సుధాకర్, సురభి శ్రీను, చిన్నిరెడ్డి ప్రసాద్ రెడ్డి, గంధం వెంకట రమణయ్య వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎనీఏ కూటమి కావలి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్,ఎస్,ఆర్ అధ్యాపకునిచే బుక్ పబ్లికేషన్.

**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నా డాక్టర్ పి దిలీప్ కుమార్ మరియు ఏ నందిని కలిసి "మిషన్ లర్నింగ్ మరియు డీప్ లర్నింగ్ "అనే సబ్జెక్టు మీద బుక్కు పబ్లికేషన్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ బుక్ ను సైంటిఫిక్ ఇంటర్నేషనల్ పబ్లిక్ సింగ్ హౌస్ వారు ప్రింట్ చేసినట్లు తెలిపారు. ఈ బుక్కు వల్ల బీటెక్ విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ బుక్ ప్రత్యేకత మిషన్ రన్నింగ్ టెక్నిక్స్, రోల్ ఆఫ్ డీప్ లెర్నింగ్ ఇన్ ఇంప్రూవింగ్ హెల్త్ కేర్, రోల్ ఆఫ్ ఎం ఎల్ అండ్ డిఎల్ ఆన్ కోవిడ్ మేనేజ్మెంట్ వంటి కాన్సెప్ట్స్ మీద ఫోకస్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్వి రమణారెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు తదితరులు పాల్గొని అభినందించారు.




## గుర్తుతెలియని మృతదేహం.

**బోగోలు మేజర్ న్యూస్:**- బోగోలు మండలం, అల్లిమడుగు సంఘం గ్రామం తూర్పున ఉన్న సముద్రాల ఎసోబు పొలంలోని నేల బావిలో బోర్లపడి నీటి పై తేలియాడుతూ చనిపోయి ఉండినది. మృతుని కుడి చేతిపై "వెంకీ సరోజినీ" " కుడి భుజంపై సింబల్" పచ్చబొట్టు కలదు. పై తెలిపిన ఫోటో లోని గుర్తు తెలియని మగ వ్యక్తి, వయసు 30-35 సంవత్సరాలు, ఎత్తు 5'4" , రంగు చామన చాయ కలిగి ఉండి,మృతుని ఆచూకీ లభ్యం కాలేదు. .

## ప్రతి పల్లెల్లో టీడీపి ని అందరిస్తున్న ప్రజలు

**జలదంకి, మేజర్ న్యూస్ :**-జలదంకి మండలం లోని గట్టుపల్లి పంచాయతీ చింతలపాలెం గ్రామం లో టిడిపి- బిజెపి- జనసేన ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఉదయగిరి నియోజకవర్గం టిడిపి- బిజెపి- జనసేన ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ని విజయంకై చింతలపాలెం ఎస్సీ, ఎస్ టి కాలనీ లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన ఉదయగిరి నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ ఉప్పుటూరి సుధీర్ బాబు గారు పాల్గొని మీడియా తో మాట్లాడుతూ టీడీపీ ని గెలిపించుకోడానికి ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. అన్నారు ఈ కార్యక్రమం లో బూత్ ఇంచార్జ్ గొట్టిపాటి మనోజ్ గ్రామనాయకులు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు, .రవి, అంబటి ప్రసాద్, వినోద్,రాంబాబు,రవి తేజ,హరికృష్ణ , మోహన్ శ్రీకాంత్,ఉప్పుటూరి చిన్నయ్య, వేణు,ఉప్పుటూరి అఖిల్,నరేష్, మధు, రవణయ్య, ప్రవీణ్, విజయ్ శేఖర్ రాయుడు , మోహన్,మాల్యాద్రి మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పల్గున్నారు

## వేమిరెడ్డి,కావ్య కృష్ణారెడ్డి గెలుపుకు అందరు కృషి చేద్దాం.




**బోగోలు మేజర్ న్యూస్:**- జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ ఉమ్మడి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిహావేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిహాగెలుపు కోసం అందరం కృషి చేద్దామని శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరుడు వేమిరెడ్డి వినోద్ రెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం ఇబ్రహీంపేట లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, అఖిలభారత చిరంజీవి ఫ్యాన్స్ వైస్ ప్రెసిడెంట్హాపావు జర్నీ చంద్రశేఖర్ రెడ్డి , రాష్ట్ర చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఏటూరి రవికుమార్ పాల్గొని వారు మాట్లాడుతూ జనసేన బిజెపి తెలుగుదేశంహాపార్టీ ఉమ్మడిగా బలపరిచిన అభ్యర్థులైన శాసన సభ్యుడిగా కావ్య కృష్ణారెడ్డిని, పార్లమెంటరీ అభ్యర్థి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపుకు కలిసి పని చేద్దామని, వారు చేసిన సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిద్దరి గెలుపుకు అందరం సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండలం టిడిపి మాజీ ఉపసర్పంచ్ బల్లం రెడ్డి పద్మనాభరెడ్డి , కావలి టౌన్ ప్రెసిడెంట్ పబ్బా సాయిహాబోగోలు మండలం జనసేన కమిటీ మరియు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

# మతతత్వ పార్టీలతో టిడిపి పొత్తు పెట్టుకుంది.



ఎన్నికల ప్రచారంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి.

ముత్తుకూరు ఏప్రిల్ 26( మేజర్ న్యూస్) సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మత తత్వ పార్టీ అయినటువంటి భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకుందని క్రిస్టియన్లు మైనార్టీలు ఆలోచించాలని సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మామిడిపూడి గ్రామంలో స్థానిక సర్పంచ్ కాకి మస్తానమ్మ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కాకాణికి పంచాయతీ పాలకవర్గం ఘనంగా స్వాగతం పలికింది. ఈ నేపథ్యంలో మంత్రి మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలో రోడ్లు వేయాలంటే లాటరీల ద్వారా ఎంపిక చేసేవారని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని కాపాడిన ఘనత తనకు ఉందన్నారు. ఆ సమయంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎందుకు పోరాటం చేయలేదన్నారు. రైతు రుణమాఫీ చేయకుండా మోసం చేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని మంత్రి కాకాణిఆరోపించారు. పదవి కన్నా తనకు నియోజకవర్గం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ సుగుణ, సర్పంచులు దువ్వూరు హరిక రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధే కూటమి ధ్యేయం :సోమిరెడ్డి శృతి రెడ్డి



పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్.రాష్ట్ర అభివృద్ధితో పాటు, సర్వేపల్లి సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా కూటమి ఏర్పడిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు సోమిరెడ్డి శృతి రెడ్డి అన్నారు .శుక్రవారం ఆమె పట్టణంలోని సాయిబాబా వీధి, రామ్ నగర్, కలువాయి రోడ్డు,ఏసీ కాలనీ, టీచర్స్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఎంపీ అభ్యర్థిగా కమలం గుర్తుపై పోటీ చేస్తున్న వెలగపూడి వరప్రసాద్, సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, నువ్వుల కవిత,ఆదాల.సుగుణమ్మ, వెంపులూరు అరుణ,కొంగి మస్తానమ్మ,పట్టణాధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు,దేవరం సాయి సుధీ షా,గ్రామ టీడీపీ నాయకులు, కొంగి.వెంకరమణయ్య, మస్తానమ్మ,అరుణమ్మ, మదిరేళ్ల నరసింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో మంత్రి కాకాణి ఎన్నికల ప్రచారం.

ముత్తుకూరు ,ఏప్రిల్ 26(మేజర్ న్యూస్) తాళ్లపూడి గ్రామపంచాయతీలో శుక్రవారం రాత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎన్నికల ప్రచారం చేశారు.మండల వైకాపా అధ్యక్షుడు మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. పూల వర్షంకురిపించారు. మంత్రి కాకాణిమాట్లాడారు. ఫ్యాన్ గుర్తు కు ఓట్లు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లిలో మరోసారి కాకానిని గెలిపించండి : కావల్ రెడ్డి బ్రదర్స్



తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :తోటపల్లి గూడూరు మండలం కోదూరు బిట్ 2 గ్రామంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో సర్వేపల్లి శాసనసభకు పోటీ చేస్తున్న కాకాని గోవర్ధన రెడ్డి అదే విధంగా పార్లమెంటుకు పోటీ చేస్తున్న డాక్టర్ గురు ప్రసాద్ విజయం కోసం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వైకాపా సీనియర్ నేత మాజీ జడ్పిటిసి కావల్ రెడ్డి రవీంద్రారెడ్డి సహకార బ్యాంక్ అధ్యక్షులు కావల్ రెడ్డి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైకాపా నేతలతో కలిసి ఇంటింటికి కరపత్రాలను అందించి ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా హరిశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు కరోనా కష్టకాలంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కోదూరు పంచాయతీలో అత్యధిక మెజార్టీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో కావల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తూపిలి విశ్వనాథరెడ్డి దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి వేలపాలెం రమేష్ రెడ్డి వేలపాలెం మోహన్ రెడ్డి రామిరెడ్డి బాబా రెడ్డి పెమ్మా రెడ్డి శ్రీనివాసుల రెడ్డి పన్నూరు వేణుగోపాల్ రెడ్డి బల్లెం సురేంద్ర మైనారిటీ నేత షేక్ గౌస్ బాషా తోటకూర నారాయణ మాజీ ఎంపీటీసీ రొయ్యల రమణయ్య స్థానిక నేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ వ్యవహారాల్లో అనుచరులను బలి చేస్తున్న కాకాణి



ఆల్తుర్తిలో 50 కుటుంబాలు, గురవాయపాలెంలో 18 కుటుంబాలు చేరిక..

పొదలకూరు (సూర్య) మేజర్ న్యూస్..సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాకాణికి ప్రజల నుంచి ప్రతిఘటన తప్పడం లేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గురువాయిపాలెం, ఆల్తుర్తి, కనుపర్తి, నరసింహ కండ్రిగ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా వైసీపీని వీడి 68 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ కాకాణి అరాచకాలను తట్టుకోలేక ఈ దఫా ప్రజలే స్వచ్ఛందంగా సర్వేపల్లిలో ఎలక్షన్ చేసున్నారన్నారు. అన్ని అక్రమ వ్యవహారాల్లోనూ మంత్రి కాకాణి, అనుచరులను బలి చేస్తూ తాను మాత్రం కరోనా ప్యాలెస్లో సేఫ్ గా ఉన్నారన్నారు. వైట్ క్వార్ట్జ్, అక్రమ మైనింగ్ లో ఇప్పటికే కాకాణి అనుచరులకు నోటీసులు ఇచ్చారని, వైట్ క్వార్ట్జ్‌నూ, ఎన్నికల మద్యం డంప్ చేయడంలోనూ అసలు దొంగ కాకాణి నేనని అన్నారు. ఆల్తుర్తిగ్రామంలో సీ.ఐ పెంచల రెడ్డి పోలీస్ శాఖలో ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ మంత్రి కాకాణికి ఊడిగం చేస్తూ,ఊర్లో పెద్దలు దండుకుంటూ వైసీపీ పార్టీ మారేవారిని బెదిరిస్తున్నారని పద్దతి మార్చుకోకుంటే లెక్కలు తేల్చుతామన్నారు. కండలేరులో నీరు ఉన్నా 12వేల ఎకరాలు బీడు పెట్టారన్నారు. మనుష్యుల మధ్య మనిషిగా తిరిగే నైతిక హక్కు కాకాణికి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తనకు , ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ కు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీహరి నాయుడు, రాజగోపాల్ నాయుడు, వార్డు మెంబర్లు ప్రదీపాయాదవ్, బాపిరెడ్డి, పి.శ్రీనివాసులు, అట్ల దయాకర్, పర్చూరు.దశయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి అభివృద్ధి కోసం వేమిరెడ్డి కాకర్ల ని ఆశీర్వదించండి..

జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి..



జలదంకి, ఏప్రిల్ 26 మేజర్ న్యూస్ జలదంకి మండలం అభివృద్ధి కోసం మే 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా కాకర్ల సురేష్ ని పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లని ఆశీర్వదించాలని జలదంకి పంచాయతీ ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి కోరారు. శుక్రవారం టీడీపీ కన్వీనర్ పులుగుంట మధు మోహన్ రెడ్డి, పంచాయతీ ఉప సర్పంచ్ కూరపాటి మాలకొండా రెడ్డి, జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, నిమ్మకాయల మురళి యాదవ్ టిడిపి నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసి వివరించారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు. తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు బటన్ నొక్కి నాలుగు నెలలు అయినా కూడా అందలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వింత సుబ్బారెడ్డి, గ్రంధి రాజగోపాల్ గుప్తా, కూరపాటి సుధాకర్ రెడ్డి, ఇస్కా కరుణాకర్ రెడ్డి, సురే చిన్న తిరుపాల్ రెడ్డి, దేవరపల్లి రవిచంద్ర రెడ్డి, కూరపాటి దయాకర్ రెడ్డి, వాకా శ్రీనివాసుల రెడ్డి, తోట మురళి, ముడి కిషోర్ రెడ్డి, మారు బోయిన నారాయణ యాదవ్, ఏగూరి రఘు, ఒంగోలు భాస్కర్, జానీ బాయ్, సుల్తాన్, బాబ్జి, బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మకూరుకు చంద్రబాబు రాక రేపే -ఆనం



ఆత్మకూరు,మేజర్న్యూస్: ఆత్మకూరుకు ఈనెల27వతేదీ సాయంత్రం 4గంటలకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు విచ్చేయనున్నారని మాజీమంత్రి, ఆత్మకూరు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆత్మకూరులో ఎన్నికల ప్రచారకార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన తెలుగుదేశం, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విరివిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రామనారాయణరెడ్డి కోరారు.

## 49 వ డివిజన్ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన యువత.



నెల్లూరు పొలిటికల్ న్యూస్: నెల్లూరు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో 49 వ డివిజన్ నుంచి వైసిపి నాయకులు వందవాసి రంగా ఆధ్వర్యంలో 50 మంది యువత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని బిసి నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువతకు సముచితస్థానం కల్పిస్తామని జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు

# టిడిపి కూటమి అధికారంలోకి రావడం ఖాయం





**- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.**

**- ఆత్మీయ స్వాగతం పలికిన 27వ డివిజన్ ప్రజలు**

నెల్లూరు (మేజర్ న్యూస్) రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 27వ డివిజన్లో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండుసార్లు తనను రూరల్ నియోజకవర్గం ప్రజలు అక్కున చేర్చుకొని గెలిపించారన్నారు.తాను కూడా మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిగా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా. నేను 24 %ఇ% 7 ప్రజలమధ్యనే ఉన్నానన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడే విధంగా అద్భుత రాజధాని కావాలన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుందని, వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు.

# ముగిసిన నామినేషన్ల పరిశీలన



**నెల్లూరు పార్లమెంటుకు ఆరుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ,**

**- 15 మంది నామినేషన్ల ఆమోదం**

**- 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు 41 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ,**

**130 మంది నామినేషన్ల ఆమోదం**

నెల్లూరు, (మేజర్ న్యూస్) సాధారణ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. శుక్రవారం నెల్లూరు పార్లమెంటు, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించారు.

నామినేషన్ల పరిశీలన అనంతరం నెల్లూరు పార్లమెంటు పరిధిలో మొత్తం 21 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఆరుగురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి.15 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి.కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురైంది.24 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి.కావలి అసెంబ్లీ నియోజకవర్గానికి 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా 15 ఆమోదం పొందాయి.10 తిరస్కరణకు గురయ్యాయి.ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 15 మంది అభ్యర్థులకు గాను ఇద్దరు నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 13 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి 28 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా, 9 మంది నామినేషన్లు తిరస్కరణకు గురికాగా, 19 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. నెల్లూరు సిటీ కి సంబంధించి 26 మంది నామినేషన్లు దాఖలు చేయగా 18 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి. 8 మంది నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నెల్లూరు రూరల్ కు సంబంధించి 13 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఒక నామినేషన్ తిరస్కరణకు గురైంది.12 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా నాలుగు తిరస్కరణకు, 13 ఆమోదం పొందాయి. ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 22 మంది నామినేషన్లు దాఖలు చేయగా ఆరుగురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 16 మంది నామినేషన్లు ఆమోదం పొందాయి.

# నెల్లూరు నగర నియోజకవర్గంలో టిడిపికి షాక్

**సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. వైసీపీలో చేరడం సంతోషంగా ఉంది**

**-నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి విజయ సాయిరెడ్డి**

**- వైసీపీలో చేరినఎంబెటి మైకేల్,గంగవరపు ఆశోక్ కుమార్, హేమలత**



నెల్లూరు ( మేజర్ న్యూస్) నెల్లూరు నగర నియోజకవర్గంలో రోజురోజుకు టిడిపి పార్టీ ఖాళీ అవుతుందని.. రోజు వందలాదిమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నెల్లూరు ఎంపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ సాయి రెడ్డి అన్నారు.నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్లోని క్యాంప్ కార్యాలయంలో నగర నియోజకవర్గం పరిధిలోని టిడిపి స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎంబేటి మైకేల్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ గంగవరపు ఆశోక్ కుమార్,51 వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శ్రీమతి హేమలత,48,51వ డివిజన్ల నుంచి 90 కుటుంబాలు విజయ్ సాయి రెడ్డి సమీక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయసాయిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎండీ ఖలీల్ అహ్మద్ లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. చేరారు. ఈ సందర్భంగా విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ,అభివృద్ధి చూసి ఆకర్షితులైన తెలుగుదేశం పార్టీలో నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులలో రోజు రోజుకు తెలుగుదేశం పార్టీపై నమ్మకం పోతుందని, ఈ నేపథ్యంలోనే ఆ పార్టీని విడి అనేక మంది నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు.

## వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి..

## పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు విజ్ఞప్తి.



నెల్లూరు (మేజర్ న్యూస్ )మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో మతతత్వ బిజెపికూటమిని, వైస్సార్సీపీ పార్టీలను ఓడించాలని కాంగ్రెస్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉలవపాడులో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ల ఆధ్వర్యంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఉలవపాడు మండల కేంద్రంలోని రిజర్వ్ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముద్రించిన గ్యారెంటీ కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం ఏమిటో ప్రజలకు వివరిస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార సభ జరిగింది. ఈ సభకు సిపిఎం ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించారు. సభలో నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కొప్పుల రాజు, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ , కాంగ్రెస్ ప్రకాశం జిల్లా నాయకులు శ్రీపతి ప్రకాశం , సిపిఎం కందుకూరు నియోజకవర్గం జి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సతీష్ తదితరులు మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత ప్రధాని కావాలని దేశం యావత్తు చూస్తున్నారని ఇప్పటికే కన్యాకుమారి టు కాశ్మీరు అని జూడోయాత్ర నిర్వహించారని పేర్కొన్నారు.10 సంవత్సరాల బిజెపి పాలనలో అణగారిన దళిత,మైనార్టీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, గిరిజన హక్కుల చట్టం లాంటివి తీసుకురావడంలో నా పాత్ర చాలా కీలకంగా ఉందని, పేద వ్యవసాయ కార్మికులకు నేను డిజైన్ చేసిన చట్టాలు కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎంతో ఆసరాగా ఉన్నాయని అందుకే నాకు ఆత్మ సంతృప్తి కూడా ఉందని తెలిపారు. నా కృషితోపాటు, వామపక్షాల పోరాటాలు, వారి కృషి దళిత గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ప్రజలకు రక్షణగా నిలబడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు నేడు ఎంతో ఆవశ్యము అని తెలిపారు. అందుకే సిపిఎం, సిపిఐ,విసికె ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ లు కలిపి ఇండియా బ్లాక్ గా ఏర్పడి పోటీ చేస్తున్నామని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, హస్తం గుర్తుపై మీ ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు . కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ తాను ఉలవపాడు వాసినని, ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. ఎస్ఆర్ఎం విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యను అందించడంలో తాను కృషి చేశానని, ముస్లిం మైనార్టీల హక్కులు రక్షించడంలో, సహాయ కార్యక్రమాల ద్వారా వారికి తోడ్పడి ,వారిని అభివృద్ధి చేయటానికి తాను ప్రయత్నిస్తున్నానని, శాసనసభ్యుడుగా తనకు అవకాశం కల్పించినట్లయితే దళిత గిరిజన మైనార్టీ వర్గాలకు విధేయుడుగా ఉంటానని తెలిపారు. అందుకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. సభకు ముందుగా ఉలవపాడు నడిబొడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జోహార్లు అర్పించి కాంగ్రెస్ ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త చింతనబోయిన నరేష్, కాంగ్రెస్ ఉలవపాడు మండల అధ్యక్షులు సయ్యద్ చాంద్ బాషా, మీడియా ఇంచార్జ్ కే సంజయ్‌కుమార్ ,సిపిఎం ఉలవపాడు మండల నాయకులు ఎస్ డి గౌస్ బాషా, కొమరగిరి వెంకటేశ్వర్లు, పొట్లూరు రవి ఏలూరి. నాగార్జున, మల్లవరపు లలిత కుమారి తో పాటు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ సి హెచ్. నరేష్,రవిచంద్ర రాజు, కాంగ్రెస్. నాయకులు వత్సవాయి శ్రీనివాసరాజు,బద్ధిపూడి. చెంచయ్య,నెల్లూరు జిల్లా ఎస్. సి సెల్ అధ్యక్షులు దొంతాల.మోహన్, ఎస్.టి సెల్ గంధల్ల.శ్రీరాములు పాల్గొన్నారు.